


ప్రాథమిక వసతులు కూడా లేని మేడ్చల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అద్దె భవనం

# కోట్లిస్తున్నా కష్టాలేనా?

పునర్వ్యవస్థీకరణ ఎంతెంత దూరం?

ముందడుగు వేయని ఇంటిగ్రేటెడ్ భవనాలు

107 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే..

మేడ్చల్ కార్యాలయానికి నెలకు రూ.60 వేలు అద్దె

రూ.లక్షా20 వేలు డిమాండ్ చేస్తున్న భవన యజమాని

సమస్యలకు నిలయంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

లిఫ్ట్ సౌకర్యం లేక వృద్ధుల అగచాట్లు

మరుగుదొడ్లు లేక మహిళా సిబ్బందికి వెతలు

పార్కింగ్ స్టాండ్ లేక క్రయవిక్రయదారులకు తలనొప్పులు

ఖాళీగా ఉన్న మండల పరిషత్ ఆఫీసులోకి మార్చాలన్న ఆదేశాలు బేఖాతరు

**(ప్రభాతవార్త – మేడ్చల్)** రిజిస్ట్రేషన్ సేవలు మరింత సమర్థంగా, పారదర్శకంగా ఒకే చోట అందేలా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించనున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాటలు చేతల్లో కనిపించటంలేదు. కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను నిర్మిస్తామని ప్రకటించి రెండు నెలలు అయింది. దశలవారీగా కొత్త కార్యాలయాలను నిర్మించాలన్న ప్రతిపాదన కూడా ముందడుగు పడలేదు. హైదరాబాద్ జిల్లాలోని 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలోని 14 ఆఫీసులను మూడు చోట్ల, మేడ్చల్ జిల్లాలోని 12 కార్యాలయాలను మూడు చోట్ల.. సంగారెడ్డి, పఠాన్‌చెరు కలిపి ఒక చోట ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడటమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని, అవినీతిని తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పని భారం సమానంగా ఉండటంతో పాటు ఫైళ్ల పరిశీలన వేగవంతం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**107 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే..**

మరోవైపు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. రాష్ట్రంలో 144 కార్యాలయాలకు ముప్పైఏడింటికి మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. మిగిలినవి అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. 29 గ్రామాలకు సేవలందిస్తున్న మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సొంత భవనం లేదు. ఉన్న అద్దె భవనం ఎందుకూ పనికిరాదు. ప్రభుత్వం పెద్ద మొత్తంలో అద్దె చెల్లిస్తున్న కనీస వసతుల కల్పించటంలో భవన యజమాని నిర్లక్ష్యం వహిస్తున్నారు. మరోవైపు ఖాళీగా ఉన్న సర్కారు భవనంలోకి దీనిని తరలించాలన్న ఉన్నత స్థాయి ఆదేశాలు అమలుకు నోచుకోవడంలేదు. ఫలితంగా కార్యాలయ సిబ్బంది పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.

**8 ఏళ్లుగా అద్దె వివాదం**

మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించి ఎనిమిది సంవత్సరాలుగా అద్దె వివాదం కొనసాగుతోంది. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ప్రతి చదరపు అడుగు (ఎస్ఎఫ్‌టీ)కి రూ.8 చొప్పున అద్దె చెల్లించడానికి భవన యజమానితో ఒప్పందం చేసుకోగా.. ఆ తర్వాత భవన యజమానిమార్కెట్ రేటు ప్రకారం రూ.15 చొప్పు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఒప్పందం ప్రకారం ప్రభుత్వం నెలకు 66 వేల రూపాయలు చొప్పున అద్దె చెల్లించాల్సి ఉంది. భవన యజమాని డిమాడ్ ప్రకారం రూ..లక్ష 20 వేలు చెల్లించాలి. ఉభయుల మధ్య ఈ వ్యవహారం పరిష్కారం కాకపోవడంతో నప్రభుత్వం అసలు అద్దె చెల్లింపులు నిలిపివేసింది. ఇప్పటి వరకూ సుమారు రూ.1.20 కోట్ల అద్దె బకాయిలు ఉన్నాయని భవన యజమాని చెబుతున్నారు.




నిరుపయోగంగా ఉన్న మండల పరిషత్ భవనం

**మహిళా సిబ్బంది అవస్థలు వర్ణనాతీతం**

అద్దె సమస్యతో పాటు కార్యాలయ భవనంలో ప్రాథమిక సదుపాయాలు లేకపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. లిఫ్ట్ సౌకర్యం లేక వృద్ధులు, మహిళలు మొదటి అంతస్తు నుండి రెండో అంతస్తుకు వెళ్లడానికి తీవ్ర కష్టాలు పడుతున్నారు. మరుగుదొడ్ల సౌకర్యం లేక సిబ్బంది అవస్థలు వర్ణనాతీతం. దీనికితోడు కార్యాలయం నేషనల్ హైవే 44కు ఆనుకుని ఉండడం వల్ల ఇక్కడికి వచ్చే వాహనాలు పార్కింగ్ పెద్ద తలనొప్పిగా మారింది. ఇక్కడ నిత్యం సగటున 90 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. మంచి రోజు అయితే 100కుపైగా లావాదేవీలు ఉంటాయి. గతంలో రోజుకు సుమారు 150 వరకు రిజిస్ట్రేషన్లు జరిగేవని అధికారులు చెబుతున్నారు. ఈ కార్యాలయం ద్వారా సంవత్సరానికి ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ..ఇటు లావాదేవీలకు వచ్చే వారికి, అటు సిబ్బందికి కనీస సదుపాయాలు లేకపోవడం శోచనీయమని స్థానికులు పేర్కొంటున్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఖాళీగా ఉన్న మండల పరిషత్ కార్యాలయ భవనానికి మార్చాలని అధికారిక ఆదేశాలు జారీ అయినప్పటికీ, నేటి వరకూ ఆ ప్రక్రియ ముందడుగు పడలేదు. ఇప్పటికైనా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రభుత్వ భవనానికి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

## నిర్లక్ష్యపు కాంట్రాక్టర్‌కు నోటీసులు

**ఆరుబయట సిబ్బంది విధులు 'వార్త'కు స్పందన**

**పంచాయతీ భవన నిర్మాణం పూర్తిచేయాలని స్థానికుల డిమాండ్**

**పెద్దేముల్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం దుగ్గాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ కాంట్రాక్టర్‌కు అధికారులు ఎట్టకేలకు నోటీసులు జారీ చేశారు. ఈ భవనానికి రెండున్నర ఏళ్ల నాడు శంకుస్థాపన అయినా ఇంతవరకూ నిర్మాణం పూర్తి కాలేదు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయినా కాంట్రాక్టర్ కొంత వరకూ పనులు చేసి ఆపేశాడు. అద్దె భవనంలో ఉన్న పంచాయతీ కార్యాలయాన్ని సంబంధిత భవన యజమాని ఖాళీ చేయించారు. గత్యంతరం లేక అసంపూర్తి భవనంలోకి కార్యాలయాన్ని మార్చారు. అక్కడ విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు లేకపోవడంతో సిబ్బంది నిత్యం ఆరు బయట విధులు నిర్వహిస్తున్న వైనాన్ని ఇటీవల 'వార్త' వెలుగులోకి తీసుకు వచ్చింది. ఈ కథనానికి పంచాయతీ రాజ్ శాఖ అధికారులు స్పందించారు. సంబందిత కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేశారు. నిర్మాణ పనుల జాప్యంలో కారణలేంటో వివరణ ఇవ్వాలన్నారు.

## డిసిసి ఎవరికి అధ్యక్షా?


స్పీకర్ మద్దతు ఉన్న వాళ్లకే ఛాన్స్?

దీపావళికి కొలిక్కి రానున్న కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక

సెగ్మెంట్ల వారీగా అబ్జర్వర్ అభిప్రాయసేకరణ

మాజీ కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డికి సభాపతి ఆశీసులు

పోటీలో పలువురు సీనియర్లు



**(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)**

జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పీఠం కోసం నాయకుల్లో పోటాపోటీ నెలకొంది. పార్టీకి సేవ చేస్తూ ఐదేళ్ల సీనియారిటీ ఉన్నవారికి ప్రాధాన్యత కల్పిస్తామని అధిష్టానం స్పష్టం చేసింది. ప్రస్తుతం వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడుగా పరిగి ఎమ్మెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డి కొనసాగుతున్నారు. కొత్త కార్యవర్గం ఏర్పాటుకు ఏఐసీసీ కసరత్తులు ప్రారంభించింది. ఏఐసీసీ పరిశీలకులుగా మహారాష్ట్రకు చెందిన సూరజ్‌సింగ్ ఠాకూర్ డీసీసీ ఎన్నికల ప్రక్రియ చేపడుతున్నారు. మంగళవారం పరిగిలో, బుధవారం వికారాబాద్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైనారు. గురువారం తాండూరులో భేటీ కానున్నారు.

**ఈసారీ నేనే ఉంటా : ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి**


ఈసారి కూడా తననే అధ్యక్ష పదవిలో కొనసాగించాలని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కోరినట్లు పార్టీవర్గాలు తెలిపాయి. తనను కాదంటే తనయుడు టీ.రితిక్‌రెడ్డికి ఇవ్వాలని కోరారు. ఒకవేళ వేరే నియోజకవర్గాలకు అవకాశం కల్పిస్తే వికారాబాద్ మాజీ కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డికి ఇవ్వాలనీ కోరినట్లు సమాచారం.

**సుధాకర్‌రెడ్డికి స్పీకర్ సంపూర్ణ మద్దతు**

వికారాబాద్ నియోజకవర్గం నుంచి డీసీసీ అధ్యక్ష పదవి రేసులో ఉన్న సుధాకర్‌రెడ్డికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సంపూర్ణ మద్దతు లభించింది. ఆయనతో పాటు తాండూరు ఎమ్మెల్యే బీ.మనోహర్‌రెడ్డి సూచనప్రాయంగా సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదే నియోజకవర్గం నుంచి రఘువీరారెడ్డి, సతీష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి కూడా ఆశిస్తున్నారు. అయితే, స్పీకర్‌కు కుడిభుజంలా వ్యవహరిస్తున్న సుధాకర్‌రెడ్డికి మంచి గుర్తింపు ఉంది. ప్రసాద్‌కుమార్ గెలుపు కోసం కష్టపడిన సీనియర్ల జాబితాలో ఉన్నారు.

**బీసికి ఛాన్స్ ఇస్తే..!**

ఒకవేళ బీసీకి అవకాశం వస్తే తాండూరు సీనియర్ నేత ఉత్తమ్‌చంద్ ముదిరాజ్ పోటీలో ఉన్నారు. సుమారు 40 ఏళ్లుగా పార్టీలో కొనసాగుతున్నారు. దివంగత మాజీ మంత్రి ఎం.మాణిక్‌రావు కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన ఉత్తంచంద్ ప్రస్తుతం పీసీసీ కార్యవర్గంలో కొన సాగుతున్నారు. ఆయన తర్వాత పరిగికి చెందిన లాల్‌కృష్ణ పేరు కూడా వినిపిస్తోంది.



**గిరిజనుడైతే...ధారాసింగ్ ?**

గిరిజనులకు అవకాశం కల్పిస్తే మాజీ జడ్పీ టీసీ ధారాసింగ్ పేరు కూడా ప్రస్తావనకు వచ్చింది. రెండు రోజుల్లో కొడంగల్ నియోజకవర్గ స్థాయి మీటింగ్ నిర్వహించనున్నారు.

**కొడంగల్‌కు నో ఛాన్స్?**

అయితే, అదే నియోజకవర్గం నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించడం, రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి కొనసాగుతుండటం వల్ల కొడంగల్‌కు డీసీసీ ఇవ్వకపోవచ్చని భావిస్తున్నారు. డీసీసీ అధ్యక్ష పదవికి అభ్యర్థిని ఎంపిక చేయాలంటే పలు అంశాలు కీలకంగా మిగతా 2లో



గూగుల్ క్లౌడ్ డిజిటల్ క్యాంపస్ 3.0ని ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## ప్రపంచ సాంకేతిక శక్తిగా భారత్‌ను మార్చండి

**విద్యార్థులకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హితవు**

**మల్లారెడ్డి వర్శిటీలో గూగుల్ క్లౌడ్ డిజిటల్ క్యాంపస్ 3.0 ప్రారంభం**

**మేడ్చల్, అక్టోబర్ 15. ప్రభాతవార్త :** గొప్పగా కలలు కనండి, వాటి సాకారానికి కృషి చేయండి. కలలు లేకుంటే జీవితానికే అర్థం ఉండదని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో మల్లారెడ్డి యూనివర్సిటీలో గూగుల్ ఇండియాతో భాగస్వామ్యంగా ఏర్పాటు చేసిన దేశంలోని అతి పెద్ద గూగుల్ క్లౌడ్ డిజిటల్ క్యాంపస్ 3.0ను గవర్నర్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని నేటి తరానికి సాంకేతిక పరిజ్ఞానం అపారమని, ఆ పరిజ్ఞానాన్ని సృజనాత్మక దిశగా మలచి, భారతదేశాన్ని ప్రపంచ సాంకేతిక శక్తిగా నిలపాలన్నది మన అందరి లక్ష్యం కావాలని అన్నారు. గూగుల్ ఇండియా ప్రతి నిధులు మాట్లాడుతూ, డిజిటల్ ఫ్యూచర్ వైపు భారత యువతను తీసుకెళ్లే క్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీతో భాగస్వామ్యం మాకు గర్వకారణమని. ఈ క్యాంపస్ ద్వారా విద్యా ర్థులు గూగుల్ క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా ఇంజనీ రింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో ప్రాక్టికల్ నైపుణ్యాలు సాధించగలరని అన్నారు. అనంతరం మల్లారెడ్డి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలని గూగుల్ భాగస్వామ్యంతో మేము సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి విద్యార్థికి చే మిగతా 2లో

## జిల్లాలో 129 ధాన్యం కొనుగోలు కేంద్రాలు


**విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ**

**మొక్కజొన్న కొనుగోళ్లకూ ఏర్పాట్లు : కలెక్టర్ ప్రతీక్‌జైన్**

**వికారాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు, పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా సరిహద్దులలో గట్టి నిఘా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ మంత్రుల దృష్టికి తెచ్చారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్‌లో 1.52 వేల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారని, 3,84,800 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాలలో ధాన్యం దిగుబడులు వస్తున్నందున జిల్లాలో 129 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, ఈ కేంద్రాలలో ధాన్యం సేకరణ జరిపేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మిగతా 2లో



మాట్లాడుతున్న కలెక్టర్



## నందిగామకు ఇక సోలార్ జిగేల్ ..!

**పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక**

**ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద రూ. కోటి మంజూరు**

**జిల్లా టీజీ రెడ్కో మేనేజర్ వేణుగోపాల్**

**నందిగామ, అక్టోబరు 15, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని నందిగామ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైనట్లు రంగారెడ్డి జిల్లా టిజి రెడ్కో మేనేజర్ పి వేణుగోపాల్ తెలిపారు. ఈ పైలెట్ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద రూ. కోటి మంజూరు అయినట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల జనాభా ఉన్న గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేశారన్నారు. ఈ సోలార్ పలకలను అన్ని ప్రభుత్వ సంస్థల బిల్డింగులపై, ఇండ్లపై ఏర్పాటు చేసుకునేందుకు రాయితీ సదుపాయం కల్పించింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజల్లో తీసుకెళ్లే ముఖ్య ఉద్దేశం ఈ పైలట్ ప్రాజెక్టు అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వార సామాన్యులకు అందుబాటులో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందొచ్చన్నారు.



## సూడ సక్కని దేవతమ్మ!

**శామీర్‌పేటలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు**

నష్టపరిహారంతోపాటు

## ఆర్అండ్ఆర్ ప్యాకేజి

**నిర్వాసితులకు కలెక్టర్ హామీ**

**కొడంగల్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గ కేంద్రలోని శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయ విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పో తున్న నిర్వాసితులకు నష్టపరిహారంతో పాటు ఆర్అం డ్ఆర్ ప్యాకేజీని అందిస్తామని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర దేవాలయ విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న నిర్వసితులతో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మిగతా 2లో

## 640 మంది రైతులకు నోటీసులు

**సహకార సంఘంలో రూ.24 కోట్ల రుణ బకాయిలు : వచ్చింది రూ.కోటి**

**మంచాల, అక్టోబరు 15 ప్రభాతవార్త :** మంచాల మండలం మంచాల గ్రామంలోని రైతు సేవా సహకార సంఘంలో ఎల్.టీ రుణాలపై బకాయిలు చెల్లించని ఖాతాదారులకు నోటీసులు ఇచ్చారు. మార్చి వరకు 25 కోట్లు బకాయిలు రావాల్సి ఉండగా సుమారు కోటి రూపాయల వరకే వసూలు అయ్యాయని అధికారులు తెలిపారు. రుణాలు పొంది బకాయిలు చెల్లించని రైతులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దాదాపు 50 మంది రైతులు హాజరయ్యారు. గత నాలుగు సంవత్సరాల 640 బకాయి పడ్డ రైతులకు నోటీసులు ఇచ్చామని తెలిపారు. ఈనెల చివరిలోపు రుణాలు చెల్లిస్తావని సమావేశంలోని పాల్గొన్న రైతులు హామీ ఇచ్చారని జాయింట్ రిజిస్టర్ ఓ.ఎస్.డి సూర్య చంద్రా రావు తెలిపారు. సకాలంలో రుణాలు చెల్లించి సొసైటీ బాగుకై సహకరించాలని వెదిరె హనుమంత్ రెడ్డి రైతులందరికీ విజ్ఞప్తి చేశారు. సకాలంలో బకాయిలు చెల్లించని రైతులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెదిరె హనుమంత్ రెడ్డి, మేనేజర్ నవీన్ కాంత్ రెడ్డి, సూపర్వైజర్ బలవంత రెడ్డి, నాగరాజు, సీఈవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## లీకవుతున్నా లాక్ చేయరేం?

పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్

ఏరులై పారుతున్న తాగునీరు

తూతూ మంత్రంగా రిపేర్లు

ప్రతి నెల తప్పని తాగునీటి తిప్పలు

**కేశంపేట అక్టోబర్ 15 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది. దీనికోసం వేల కోట్ల రూపాయలను వెచ్చించింది. ప్రజల కోసం ఇంత ఖర్చు చేసిన సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజాధనం వృధాగా మారుతుంది. మంచి నీటి కోసం ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో కొన్ని కాలనీలకు మంచినీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా సర్కార్ పథకాలకు శ్రీకారం చుడుతుంటే క్షేత్ర స్థాయిలో మాత్రం వీటి ఫలితాలు ఆశాజనకంగా లేకుండా పోతున్నాయి. మిషన్ భగీరథ పైప్ లైన్లు లీకేజీ కావడం పగిలిపోవడం ఈ మధ్య పలుచోట్ల దులుపుకుంటున్నారు తప్ప సమస్యను పరిష్కరించడం లేదని ఇలా ప్రతి నెలకోసారి రిపేర్ అవ్వడంతో సమస్యను పరిష్కరించడం లేదని ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి సమస్య పునరావృతం కాకుండా చేయాలని గ్రామ ప్రజలు పలు గ్రామాల డిమాండ్ చేస్తున్నారు.



పైపులైన్ లీకవుతున్న దృశ్యం



## మార్కెట్ కమిటీ అభివృద్ధికి సహకరించాలి

**-- మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి**

**తాండూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త :** తాండూరు నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల అభివృద్ధికి సహకారం అందించాలని తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కోరారు. బుదవారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మలను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా తాండూరు నియోజకవర్గంలోని తాండూ రు, కోట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీల అభివృద్ధి పనులకు సంబందించి చర్చించారు. మార్కెట్ యార్డులో అభివృద్ది పనులు చేపట్టేందుకు సమాకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు.

## మొక్క జొన్నల కొనుగోలు కేంద్రంనఏర్పాటుకు చర్యలు

**షాద్‌నగర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్**

**షాద్‌నగర్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** మార్కెట్ యార్డులో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రము ఎర్పాటుకు మార్క్ఫెడ్ డి.ఎంతో మాట్లాడిన మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 ప్రారంభమైనందున మార్కెట్ యార్డును సందర్శించి మార్కెట్నుకు వచ్చిన రైతులను ఉద్దేశించి మొక్క జొన్నలు పండించిన రైతులు తాము పండించిన మొక్క జొన్నలను తమ గ్రామాలలో దలారులకు తక్కువ ధరలకు అమ్ముకోకుండా త్వరలో షాద్ నగర్ మార్కెట్ యార్డులో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ప్రారంభము కాబోతున్న మార్క్ఫెడ్ మొక్క జొన్నకొనుగోలు కేంద్రములో మంచి నాణ్యత ప్రమాణాలు గలిగిన మొక్క జొన్నలను ప్రభుత్వ మద్దతు ధరకు రూ.2400 అమ్ముకోవలసిందిగా రైతులకు తెలియజేస్తు పత్రికా ప్రకటనను విడుదల చేయనైనది. ఇట్టి కార్యక్రమములో మార్కెట్ కమిటి డైరెక్టర్, టి.కరుణాకర్, మార్కెట్ కమిటి ప్రత్యేకశ్రేణి కార్యదర్శి ఎన్.శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీశైలవాసానికి నాణ్యమైన సేవలు అందించండి

**టిడిపి పొలిట్ బ్యూరో, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు**

**శ్రీశైలం బోర్డు సభ్యులు చిలివేరి కాశీనాథ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే పద్మశాలీలు**

**షాద్‌నగర్,అక్టోబరు 15, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో భక్తులకు అన్ని విధాల తగిన సేవలు అందించి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా నాణ్యమైన సేవలు అందించే విధంగా కృషి చేయాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు సూచించారు. శ్రీశైలం పుణ్యక్షేత్రం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నూతనంగా నియమితులైన పద్మశాలి ముద్దుబిడ్డ చిలువేరి కాశీనాథ్ ను బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా సత్కరించారు. స్థానిక పద్మశాలి నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. పవిత్ర జ్యోతిర్లింగం శ్రీశైలం బోర్డు సభ్యులుగా అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి ్మ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందజేశారు. బోర్డు సభ్యులు కాశీనాథ్ ను సన్మానించిన వారిలో పద్మశాలి నేతలు అధ్యక్షులు కోట జనార్ధన్, మాజీ అధ్యక్షులు దాస కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఒగ్గు కిషోర్, ప్రధాన కార్యదర్శి చిన్న బాలరాజ్, బాస రాజేందర్, పాలాది శివ, దాసరమేశ్, రాములు, చిలివేరు రమేష్, భువనగిరి భాస్కర్, ఇస్నా గారి బాలాజీ, వర్కాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీలను సన్మానించిన షాద్ నగర్ మిత్రబృందం

**షాద్‌నగర్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** ఖాజీలను సన్మానించిన షాద్ నగర్ మిత్రబృందం ప్రభుత్వంచే నియమించబడ్డ ఖాజీ బషారత్ అలీ ఖాన్ హైదరాబాద్ కు చెందిన రాజేంద్రనగర్ అత్తాపూర్ ఆరాంఘర్ ఏరియాలో ఖాజీగా ప్రభుత్వం నియమించింది. అంతేకాకుండా ఖాజీ ఇబ్రహీంను కూడా నియమించింది. వీరిని షాద్ నగర్ లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇందులో భాగంగా సీనియర్ జర్నలిస్ట్ లక్కాకుల రమేష్ కుమార్, సియాసత్ రిపోర్టర్ మన్సూర్ అలీ ఖాన్, వుదయం రిపోర్టర్ ఎంఎస్ సలీంలు పాల్గొన్నారు. అంతేకాకుండా మిత్రు లు మసూద్ మహమూద్ హఫీజ్ ఫెరోజ్ షకీల్ హెచ్ పి మోహన్ మియా ఖాన్ అల్టాఫ్ అలీ మన్సూర్ అలీ టెక్నీషియన్ ఆఫీస్ జాఫర్ ఎండి ఇబ్రహీం పరవేస్ ఉబేద్ జమీన్ లు పాల్గొన్నారు.

## మజీద్‌పూర్‌లో ముగిసిన ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల శిబిరం



విద్యార్థినిలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న శామీర్‌పేట ఎస్ఐలు దశరథ, శశివర్ధన్‌రెడ్డిల దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 15, ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు నిర్వహించిన ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ముగిసింది. బుధవారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్ గ్రామంలో విద్యార్థినిలు ఏడు రోజుల పాటు గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించి సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట పోలీస్ ఎస్ఐలు దశరథ, శశివర్ధన్‌రెడ్డిలు పాల్గొని ఎన్ఎస్ఎస్ వలంటీర్లు విద్యార్థినిలకు సర్టిఫికెట్లను,షీల్డ్‌లను పంపిణీ చేశారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వాహణ, మొక్కలు నాటటం, ఆరోగ్యశిబిరం, బాలికా దినోత్సవ కార్యక్రమాలు, ఇంటింటికి సర్వే వంటి సేవా కార్యక్రమాలను వారు నిర్వహించారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె.అనిత, పిడి హైమావతి, ఎన్ఎస్ఎస్ సభ్యురాలు ధనవేణిల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు ఉంటే చెప్పండి.. 30 లక్షలు నిధులు ఇస్తా..

**రంగాపూర్ గ్రామస్తులకు ఎమ్మెల్యే శంకరన్న భరోసా**

**నందిగామ, అక్టోబరు 15, ప్రభాతవార్త :** నందిగామ మండలం రంగాపూర్ గ్రామస్తులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గుడ్ బంపర్ ఆఫర్ ఇచ్చారు. బుధవారం రంగాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రం భూమి పూజ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. గత 15 నెలలుగా మాజీ ఎంపీటీసీ జాండగూడెం గోవర్ధన్ గౌడ్, గ్రామస్తులు పెంజర్ల వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా ఉందని ప్రస్తావించడం జరిగిందని నెల 15 రోజుల్లో హెచ్ఎం డిఏ నిధులు రూ. 2.50 కోట్లు నిధులు ప్రతిపాదన పెడతామని నెల 15 రోజులో పనులకు శ్రీకారం చుడుతామని హామీ ఇచ్చారు.గ్రామస్తులకు మాటిస్తే తప్పేది లేదని, నేను హైదరాబాద్ వెళ్లే లోపల ఏమైనా గ్రామంలో సమస్యలుంటే ఇక్కడున్న పెద్దలు, గ్రామస్తులు, రైతులు మాట్లాడుకొని అరగంట లోపల చెప్పాలని ఇంకా20, 30 లక్షల వరకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రంగాపూర్ గ్రామస్తులకు బంపర్ ఆఫర్ ఇవ్వడంతో గ్రామస్తులు శంకరన్న మజాకా అంటూ హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నష్ట పరిహారంతోపాటు ఆర్అండ్ఆర్ ప్యాకేజి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా నిగోసేషణ్ కమిటీ ఝిల్లా కలెక్టర్ అద్యక్షతన సమావేశం నిర్వహించారు. దేవాలయ విస్తరణలో భాగంగా సుమారు 8000 గజాలలో భూ సేకరణకు సంభదించి ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలతో మాట్లాడారు.భూమి విలువ,ఇండ్ల విలువను బట్టి నష్ట పరిహారంతో పాటుగా స్వచ్ఛంధంగా ఇవ్వడానికి అంగీకరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ డీఆర్‌డీఓ మంగీలాల్,కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి,ఆర్అండ్‌బీ ఈఈ శ్రీధర్‌రెడ్డి,మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్,ఆలయ ఈఓ రాజేందర్‌రెడ్డి, తహశీల్దార్ రాంబాబు,సెక్షన్ సుపరిండెంట్ నఫీజ్ ఫాతిమా,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి వైపు వడివడిగా అడుగులు..

**చంద్రాయన్ గూడలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం**

**ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం**

**అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



చంద్రయన్ గూడ వద్ద ఎమ్మెల్యేను స్వాగతిస్తున్న కాంగ్రెస్ నాయకులు



రంగాపూర్ లో అంగన్వాడి కేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, అక్టోబరు 15, ప్రభాతవార్త :** నందిగామ మండలంలో పలు అభివృద్ధి సంక్షేమ పనులకు భూమి పూజ చేయడం కోసం వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చేవెళ్ల కాంగ్రెస్ నేత భీమ్ భరత్ లకు చంద్రయన్ గూడ వద్ద కాంగ్రెస్ సీనియర్ నేత గుండుబాయి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. తమ అభిమాన నేతలు చంద్రాయన్ గూడ రాగానే ముఖద్వారంలో శాలువాతో సన్మానించి స్వాగతించారు.అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసే నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహులు, నాయకులు జిల్లెల్ల బాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, కుమార్ గౌడ్, అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి,సి నరసింహులు, ధారలింగం,చించేటి కృష్ణ గౌడ్, టైలర్ కృష్ణ, బొమ్మ గళ్ళ నరసింహులు, పిట్టల రాములు, కేశమోని ఆంజనేయులు యాదవ్ తదితరులు ఉన్నారు.

**నందిగామ, అక్టోబరు 15, ప్రభాతవార్త :**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం నందిగామ మండలం చంద్రాయన్ గూడలో మహిళా డ్వాక్రా భవనం, మేకగూడ నుండి జెపి దర్గా రోడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. అనంతరం రంగాపూర్ లో అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపనలు అనంతరం పోషక మాసం సందర్భంగా గర్భిణీలు, ఆశ వర్కర్లు, అంగనివాడి టీచర్లతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, నాయకులు జిల్లెల్ల బాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ , దేపల్లె కుమార్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, సి నర్సింలు, ధారలింగం, సి, అన్వర్ భాష, గుండుబాయి సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, అనసూజమ్మ,విఘ్నేష్ రెడ్డి, పర్వతాలు, బి రాజు ముదిరాజ్, రంగాపూర్ ఎనుగొండ రమేష్ గౌడ్, జటావత్ రాజు నాయక్, మూడవత్ గబ్రుచౌహాన్, పాత్లావత్ శ్రీను నాయక్, నాయ నవపేట్ రవీందర్ గౌడ్,గడ్డం జంగయ్య ,కల్వకోలు శేఖర్ గౌడ్, ఆకుల జ్ఞానేశ్వర్, తోట మహేందర్, జింకల జంగయ్య, కేశవులు, హనుమంతు, తదితరులున్నారు.

## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

**..రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి**
**పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాక**
**..ఏర్పాట్లను పరిశీలించిన**
**కీసర డివిజన్ ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి**



ఏర్పాట్లను పరిశీలించిన కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, పాల్గొన్న శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి, సిబ్బంది తదితరుల దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 15, ప్రభాతవార్త** శామీర్‌పేటలోని దర్గా చౌరస్తా వద్ద సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవనాన్ని ప్రారంభించటానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విచ్చేస్తున్నందున కీసర ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి విచ్చేసి ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం శామీర్‌పేటలోని దర్గా చౌరస్తా వద్ద సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నూతన భవనాన్ని ప్రారంభించటానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ భవనంను ప్రారంభించనున్నందున ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. శామీర్‌పేటలో అద్దె భవనంలో కొన్నేళ్ల నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం కొనసాగుతున్నందున, చందాలు చేసి విరాళాలతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం భవనంను నిర్మించి పూర్తి చేయటం, ఇటీవల తాత్కాలిక ప్రహరీగోడ నిర్మాణం చేసి గేట్‌ను సంబంధిత శాఖల అధికారులు ఏర్పాటు చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేశారు. గురువారం ఉదయం 10గంటలకు రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ,సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విచ్చేస్తున్నందున రెవెన్యూ, రిజిస్ట్రార్ కార్యాలయ సంబంధిత అధికారులు ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశారు. శామీర్‌పేటలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంను దర్గా చౌరస్తా వద్ద గల నూతన భవనం లోకి మార్చటానికి సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సంబంధిత ఆశాఖల ఉన్నతాధికారుల సూచనల మేరకు నూతన భవనంను ప్రారంభించటానికి ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు, ఆ కార్యాల యంను నూతన భవనంలోకి తరలించటానికి ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం అవుతుంది.

## గురుకుల్ విద్యాసంస్థ అభివృద్ధికి అందరూ సహకరించాలి

**-పూర్వవైభవానికి కృషి..**
**-19న పరిరక్షణ సమితి సమావేశం**

**ఘట్‌కేసర్, అక్టోబరు 15, ప్రభాతవార్త :**గురుకుల్ ట్రస్ట్ ఆస్థుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకొని విద్యాసంస్థను అభివృద్ధి చేయాల్సి న అవసరముందని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని గురుకుల్ విద్యాసంస్థను బుధవారం పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించారు. ఈసందర్భంగా గురుకుల్ వ్యవస్థాపకులు బన్సీలాల్‌వ్యాస్‌జీ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. గురుకుల్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు నాయకులు పాల్గొని గురుకుల్‌లో సమస్యలు, విద్యార్థుల సంఖ్య తగ్గడం, భవనాల నిర్వహణ, ఆస్థుల పరిరక్షణపై చర్చించారు. ఇటీవల గురుకుల్‌లో జరిగిన పరిమాణాలపై ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, హెచ్ఎం రజినిలతో మాట్లాడి హైస్కూల్, జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు టీసీలు తీసుకొని వెళ్లి పోవాలని ప్రధానోపాధ్యాయురాలు రజని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపణలు రావడంతో నాయకులు ఆమెతో చర్చించి సమస్య పరిష్కారంపై సూచనలు చేశారు. రాజకీయాలకు అతీతంగా గురుకుల్ విద్యాసంస్థను అభివృద్ధి పరిచేందుకు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పూర్వవిద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు కలిసి రావాలని కోరారు. ఈనెల 19వ తేదీన గురుకుల్ పరిరక్షణ సమితి సమావేశం జరుగుతుందని అందరూ హాజరు కావాలని గురుకుల్‌కు పూర్వవైభవం తెచ్చేందుకు సమష్టిగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, టిడిపి మున్సిపల్ అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, నాయకులు సార మల్లేగౌడ్, కొమ్మిడి మధుసూధన్‌రెడ్డి, అబ్దుల్‌అజీజ్, దేవరకొండ రాజాచారి, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, రొడ్డ యాదగిరి,ఎం.ఎ.ఖలీల్‌అక్రమ్, నాగేశ్, శ్రీనివాస్‌రెడ్డి, బొంత సుధాకర్, ఎండి.నజీర్, బోగ అర్జున్, జహంగీర్, అంజయ్యచారి, సిరాజ్, రజనీష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ ఎంపిడిఓ ఆఫీస్‌కే తరలించాలి

**శామీర్‌పేట, అక్టోబరు 15, ప్రభాతవార్త :** శామీర్‌పేటలో అద్దె భవనంలో ఉన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంను ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన విధంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయానికే తరలించాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ జారీ చేసిన విధంగ ఆ ఉత్తర్వులను భేఖాతరు చేస్తే సంబంధిత శాఖల అధికారులపై లోకాయుక్తను ఆశ్రయించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. బుధవారం శామీర్‌పేటలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

## జిల్లాలో 129 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

(మొదటి పేజీ తరువాయి)

వీడియో కాన్ఫరె న్స అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రైనీకలెక్టర్ హర్ష్ చౌదరి,డీఆర్డీఓ శ్రీనివాస్, డీఎస్ఓ సుదర్శన్, సివిల్ సప్లైస్ డీఎం మోహన్ కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు

షాద్‌నగర్, **అక్టోబరు 15, ప్రభాతవార్త :** రీజనల్ రింగ్ రోడ్ పాత అలైన్ మెంట్ ప్రకారమే త్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ నిర్మాణ పనులు చేపట్టాలని మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. ఈరోజు ఫరూక్ నగర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీను నాయక్ అధ్యక్షతన రీజనల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్ష ప్రారంభించడం జరిగింది. ఈ రిలే నిరాహార దీక్షకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరై ఆయన మాట్లాడుతూ...వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం పేద సన్న చిన్న కారు రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని... కావాలనే పేద రైతుల భూములను కోల్పోయేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముగాసే విధంగా అలైన్మెంట్ ప్రతిపాదించారని తెలిపారు. ఇందులో కొంతమంది అధికార పార్టీ నాయకులు భూ బాధిత రైతులను కలిసి వారికి భూ భరోసా ఇచ్చి వారి పక్షాన నేనున్నానని అంటూ బహిరంగంగా ప్రెస్ మీట్ నిర్వహించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని పేదల ప్రభుత్వమని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పేద రైతుల భూములను లాక్కోవడం దౌర్జన్యమని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో మొత్తం 26 గ్రామాల గుండా 6 మండలాల్లో త్రిబుల్ ఆర్ బాధితులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి 2013 భూ సేకరణ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూ నిర్వాసితులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రైతులకు అ న్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు రైతులు భీమారం మాజీ సర్పంచ్ పూజారి లక్ష్మయ్య రమేష్ చంద్రకాంత్ నగేష్ సుదర్శన్ రెడ్డి శ్రీకాంత్ మహమ్మద్ బాబు కుర్మయ్య ఈశ్వర్ రాజు బొజ్జ నాయక్ రాజేష్ లక్ష్మణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్ పాత అలైన్ మెంట్ ప్రకారమే .. నిర్మాణ పనులు చేపట్టాలి



దీక్షల్లో పగడాల యాదయ్య



మీడియాతో మాట్లాడుతున్న తీన్మార్ మల్లన్న

## రాబోయే మూడేళ్లలో బిసిలదే రాజ్యాధికారం

**వందమందికిపైగా పార్టీలో చేరిన సభ్యులు**

**టిఆర్పి అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వెల్లడి.!**

**షాద్‌నగర్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** రిజర్వేషన్ల పేరుతో బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం విడదీస్తూ మోసం చేస్తుందని మండిపడ్డారు టిఆర్పి అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న... బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని హోటల్ గోదావరి సమీపంలో బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ ఆత్మగౌరవ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ఆధ్వర్యంలో వందమందికి పైగా కొత్త సభ్యులు టిఆర్పి పార్టీలో చేరారు.మల్లన్న వారిని కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ,,,బీసీ ఐక్యతా స్ఫూర్తి మరింత బలపడుతోందని అన్నారు. బీసీల చైతన్యమే భవిష్యత్తు రాజకీయ దిశను నిర్ణయిస్తుందని అన్నారు.బీసీల ఆత్మగౌరవం,రిజర్వేషన్లు,రాజ్యాధికారం కోసం పోరాడే పార్టీగా టిఆర్పి రూపొందిందని తెలిపారు.78 ఏళ్ల పరిపాలనలో బీసీలు రాజాధికారానికి దూరంగా ఉంచబడ్డారు. కానీ,ఇక పరిస్థితులు మారాయన్నారు.రాబోయే మూడేళ్ల కాలంలో ముఖ్యమంత్రి సీటు అధిరోహించి అసెంబ్లీ, మండలి, కార్పొరేషన్ సీట్లు సాధించి పదిలం చేసుకుంటామని, అగ్రవర్ణ కులాలు తమపై కుట్రలు కుతంత్రాలు చేస్తే, బిసిల హక్కులు కాలరాస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అనంతరం శ్రీధర్ వర్మ మాట్లాడుతూ... బీసీల చైతన్యం కోసం గ్రామ గ్రామాలలో కార్యచరణ రూపొందించి, రాజ్యాధికారమే లక్ష ్యంగా ముందుకు సాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్పి నాయకులు నీరాటి ఆంజనేయులు,గుడాల గిరిబాబు , జనార్దన్, రంగారెడ్డి జిల్లా బీసీ మహాసభ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ, సోలిపేట శంకర్ ముదిరాజ్,నర్సింలు,గణేష్, యాదగిరి, రవి, శేఖర్,కూతలి వేణుగోపాల్, రామచందర్, కె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి ఎవరికి అధ్యక్షా?

(మొదటి పేజీ తరువాయి)

మారాయి. పార్టీలో ఐదేండ్ల సీనియారిటీ ఉండాలి. ప్రత్యేకించి స్థానిక ఎమ్మెల్యేల మద్దతు చాలా అవసరపడుతుందని పార్టీ శ్రేణులు అంటున్నాయి. ఇద్దరు లేదా ముగ్గురు ఎమ్మెల్యేల మద్దతు ఉన్న సీనియర్ నేతకు డీసీసీ అధ్యక్ష పదవి వరించనున్నది. స్పీకర్ మద్దతు ఇచ్చే నేతకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. చివరి క్షణాలకొచ్చేసరికి కాంగ్రెస్‌లో ఏదైనా జరగచ్చని పరిశీలకులు అంటున్నారు. దీపావళి నాటికి డిసిసి ఏర్పాటు చేసే దిశగా అధిష్టానం ముందుకు సాగుతోంది.

## ప్రపంచ సాంకేతిక శక్తిగా భారత్‌ను మార్చండి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఇక్కడి విద్యార్థులు ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లో గూగుల్ క్లౌడ్ ల్యాబ్స్, డిజిటల్ ట్రైనింగ్ సెంటర్, ఇన్నోవేషన్ జోన్లు, స్టార్టప్ ఇన్క్యుబేటర్ సెంటర్లను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గూగుల్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## దీపావళి జ్ఞానజ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి

**-త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌లో బుధవారం త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు దీపావళి వెలుగులపై ప్రచారం చేశారు. దీపావళి జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి అనే ఉద్దేశ్యంతో సమితి ప్రచారం చేపట్టింది. దీపావళి పండగ ప్రాధాన్యతపై సభ్యులు ప్రజలకు తెలియజేస్తూ పలు అంశాలను వివరించారు. ఇంట్లో, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉందని దీపాలు వెలిగించే దీపావళి పండుగలోని నిజమైన రహస్యం, అర్థం తెలుసుకొని ఆచరిస్తే అది జ్ఞాన సాంప్రదాయంగా మారుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి, జనగామ, తొర్రూరు, చేర్యాల కమిటీ సభ్యులు దేవేందర్, అశోక్, లింగస్వామి, శివరామకృష్ణ, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, మధుకర్, సాయిరాజు, సూరజ్, ధనలక్ష్మి, లత, మంజుల, రాజేశ్వరీ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత కిషన్ రావు మృతి పట్ల సంతాపం

**మేడ్చల్, అక్టోబర్ 15. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు కిషన్ రావు మృతికి ఆ పార్టీ నాయకులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. ఆయన మృతి మేడ్చల్ బిజెపి నాయకులను, కార్యకర్తలను, ప్రజలను తీవ్ర విషాదంలో ముంచింది. భారతీయ జనతా పార్టీకి ఆయన చేసిన సేవలు అపారమైనవని, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత, త్యాగం, కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, పార్టీ అభివృద్ధి, మేడ్చల్ ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన సత్యనిష్ఠుడైన ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పార్టీకి, మేడ్చల్ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.

ఆయన అకాల మరణం మేడ్చల్ బిజెపి కుటుంబానికి పూడ్చలేని లోటు. పార్టీకి బలమైన స్తంభం లాంటి వ్యక్తిని కోల్పోయిన బాధ అందరినీ కలిచివేసిందన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం, ఓర్పు ప్రసాదించాలని మేడ్చల్ బిజెపి మున్సిపల్ కమిటీ కోరుకుంటుందని అన్నారు.



విద్యార్థినీ ప్రసన్నను పరామర్శిస్తున్న శ్రీనివాస్ యాదవ్

## ప్రమాదానికి గురైన విద్యార్థినికి రూ.3 వేలు ఆర్థిక సాయం

మెరుగైన చికిత్స అందించాలని వైద్యులతో మాట్లాడిన శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి అక్టోబర్ 15, ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయ పల్లి గ్రామానికి చెందిన మద్దిగట్ల ప్రసన్న అనే విద్యార్థిని ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయాల పాలయ్యారు. విషయం తెలుసుకున్న తలకొండపల్లి మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రసన్నను పరామర్శించి వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అనంతరం వ్యక్తిగతంగా 3 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్థలం కేటాయించాలని కలెక్టర్‌కు వినతి



ప్రభుత్వ కళాశాలకు స్థలాన్ని చూయించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

**తలకొండపల్లి అక్టోబర్ 15, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం చూపించాలని కోరుతూ రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డికి గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతూ తలకొండపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో గ్రామస్తుల విద్యార్థుల కోరిక మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు అయిందని కళాశాలకు స్థలం లేకపోవడంతో భవనాలు నిర్మించలేకపోతున్నట్లు వారు తెలిపారు. కళాశాల ఏర్పాటు కోసం ప్రభుత్వం స్థలాన్ని గుర్తించి కేటాయించినచో దాతల సహకారంతో కళాశాల భవనాలు నిర్మించేందుకు కృషి చేయనున్నట్లు వారు తెలిపారు. కొన్ని నెల రోజుల్లో ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని గుర్తించనున్నట్లు ఈ సందర్భంగా వారికి కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నది శిక్ష ఫౌండేషన్ నాయకులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి రఘుపతి తదితరులు ఉన్నారు.

## స్పీకర్‌ను కలిసిన తాండూరు యువనేత



స్పీకర్‌ను కలిసిన యువనేత హేమంత్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 15, ప్రభాతవార్త :** స్పీకర్స్ 68వ కాన్ఫరెన్స్ సందర్భంగా విదేశీ పర్యటనలో వున్న తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను లండన్‌లో స్థిరపడిన తాండూరు యువకుడు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధ వారం స్పీకర్ బస చేసిన హోటల్‌లో తాండూరు మండలం చెంగోలు మాజీ సర్పంచ్ హేమంత్‌కుమార్ వెళ్లి కలిశారు. గతంలో యువజన కాంగ్రెస్ అధ్య క్షుడుగా పనిచేసిన హేమంత్‌కు రాజకీయ ఉద్దం డులతో మంచి సంబంధాలు ఉన్నాయి. స్పీకర్ పర్య టన సమాచారం తెలుసుకున్న ఫోన్ చేశారు. తాను బస చేసిన హోటల్‌కు రావాల్సిందిగా స్పీకర్ సూచించారు. మూడేండ్లుగా లండన్‌లోనే స్థిరపడినట్లు హేమంత్ తెలిపారు.



మాట్లాడుతూన్న అధ్యక్షులు సాయిరెడ్డి

## కార్మికులకు అన్యాయం జరిగితే సహించం

**యాచారం, అక్టోబరు15, ప్రభాతవార్త:-** కార్మికులకు అన్యాయం జరిగితే సహించేదు లేదని తెలంగాణ ఎంప్లాయిస్ మెడికల్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ వన్ ఐఎన్టియుసి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి అన్నారు. యాచారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పనిచేస్తున్నటువంటి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం అందజేస్తున్న జీతాలు ఇవ్వకుండా జీతాపత్యాలలో భారీ కోత విధిస్తున్నట్లు వారి పొట్ట కొడుతున్నట్లు సంబంధిత ఏజెన్సీ అన్యాయం చేస్తున్నట్లు కార్మికులకు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వారికి అన్యాయం తలపెడితే సహించేది లేదని హెచ్చరించారు. బుధవారం యాచారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకొని సందర్శించారు. ఈ సందర్భంగా సాయిరెడ్డి మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం అందజేస్తున్న జీతాలలో భారీకోత విధించి వారి పొట్ట కొడుతున్నారని ఆయన ఆరోపించారు. అక్రమాలకు పాల్పడుతున్న సంబంధిత ఏజెన్సీకి నీ రద్దుచేసి కొత్తవారికి అప్పగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు జరుగుతున్న అక్రమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ వన్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కరణం సత్యనారాయణ, మల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు, రాష్ట్ర కార్యదర్శి కోడిగంటి శ్రీనివాసులు, యాచారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిటిలో వరల్డ్ అనాటమీ డే
## మృతదేహాల దానంపై అవగాహన

కళాశాలకు మృతదేహాలను దానం చేసిన కుటుంబ సభ్యులకు సన్మానం



వైద్య కళాశాలలో మృత దేహలను దానం చేసిన వారిని సన్మానిస్తున్న యాజమాన్య బృందం

**మేడ్చల్, అక్టోబరు 15. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో గల మెడిసిటి వైద్య కళాశాలలో వరల్డ్ అనాటమీ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అనాటమీ యొక్క ప్రాముఖ్యత, అనాటమీ విద్యనభ్యసించడంలో మానవ మృత దేహాల ప్రాముఖ్యత, వాటి లభ్యత, మృతదేహాలను వైద్య విద్యార్థుల కోసం దానంగా అందించడం వంటి పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు వైద్య విద్యా సంస్థలు చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగా మెడిసిటీ వైద్య కళాశాలలో బుధవారం అనాటమీపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా వైద్య కళాశాలకు మృతదేహాలను దానం చేసిన వారిని సన్మానించారు. కార్యక్రమంలో ముందుగా అనాటమీ అంటే ఏమిటి అనాటమీ వైద్య విద్యలో ఎలాంటి కీలక పాత్ర పోషిస్తుందనే విషయంపై ప్రొఫెసర్ మోనిక వివరించారు. విద్యార్థులు ముందుగా హ్యూమన్ అనాటమీ అంటే శరీర నిర్మాణంపై పూర్తి స్థాయిలో తెలుసుకోవడం ద్వారా వైద్య విద్యకు సంబంధించిన ప్రాథమిక అవగాహన కలుగుందని తెలిపారు. శరీర నిర్మాణాన్ని ఖచ్చితత్వంతో తెలుసుకుంటేనే ఖచ్చితమైన వైద్యాన్ని అందించడానికి వీలవుతుందని అన్నారు. అనంతరరం అమ్మ ఐ, అర్గాన్, బాడీ డొనేషన్ ప్రమోటర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు గంజి ఈశ్వర లింగం శారద మాట్లాడుతూ 2025 లో తమ సంస్థ ఆధ్వర్యంలో 223 పార్థివ శరీరాలను వైద్య కళాశాలలకు దానంగా అందజేశామన్నారు. వైద్య విద్యలో కీలక పాత్ర పోషిస్తున్న మృత దేహాల కొరత వైద్య కళాశాలలను ఎంతగానో వేధిస్తోందన్నారు. వైద్య కళాశాలలకు మృత శరీరాలు దానం చేసే వారి సంఖ్య పెరుగడం లేదని అందుకు ప్రదానంగా ప్రజలలో ఉన్న పలు రకములైన కట్టుబాట్లు, అపోహలే కారణమని చెప్పారు. ప్రధానంగా మృతదేహాలను ఉపయోగించుకొని వైద్యులుగా మారుతున్న వారు తమ చదువు అయిపోయిందనే భావనతో కాకుండా భావి తరాల వారికి కూడా చదువు అందించడానికి వీలుగా మృత దేహాలను దానం చేయడంపై తమ తమ కుటుంభసభ్యులతో పాటూ సమాజంలోనూ అవగాహన కలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో గంజి ఈశ్వర లింగం శారద, వైద్య కళాశాల ప్రసిడెంట్ కె శివరామకృష్ణ, ప్రిన్సిపల్ దేవేంద్ర సింగ్ నేగి, వైస్ ప్రిన్సిపల్ శైలేంద్ర, హెచ్‌ఓడీలు బిమల్ దేవి, సుబ్బారావు, పిజి వైద్య విద్యార్థులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# యమపురికి పిలుపులు ఈ మలుపులు



పిట్టలగూడ-నందిగామ రూటులో ప్రమాదకర మలుపు దృశ్యం

మేకగూడ-సంఘీగూడ మార్గంలో ప్రయాణం నరకప్రాయం

ఇరువైపులా పెరిగిన చెట్లతో మూసుకుపోయిన రహదారి

పిట్టలగూడ-నందిగామ రూటులో వాహనాలకు దినదినగండం

మలుపుల వద్ద రేడియం స్టిక్కర్లతో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్

**నందిగామ, అక్టోబరు 15 ప్రభాతవార్త :** అధికారుల ఆలసత్వం.. ప్రజా ప్రతినిధుల నిరక్ష ్యల్ల వెరసి నిండు ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి. మారుమూల గ్రామీణ ప్రాంతా లకు వెళ్లే రహదారుల మలుపులను పట్టించు కోకపోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి. నందిగామ మండలంలోని అప్ప రెడ్డి గూడ, వీర్లపల్లి, మొదల్లగూడ, మేకగూడ, పిట్టలగూడ గ్రామాలకు వెళ్లే రహదారుల మలుపులు ప్రమాదకరంగా మారాయి. మేక గూడ నుండి సంఘీగూడ వెళ్లే రహదారి మలుపులు అత్యంత ప్రమాదకరంగా మారాయి. రహదారికి ఇరువైపులా చెట్లు పెరగడంతో వచ్చి పోయే వాహనాలు కనబడక తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేకగూడ జేపీ దర్గా చౌరస్తా నుండి వెంజర్ల వెళ్లే రహదారిపై మలుపులు యమపురికి పిలుపునిస్తున్నాయి. పిట్టలగూడ నుండి నందిగామకు వచ్చే రహదారి మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అప్పరెడ్డి గూడ నుండి వీర్లపల్లి వెళ్లే దారిలో ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకుని క్షతగాత్రుల పాలైన సందర్భాలు ఉన్నాయి. రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు ఏపుగా పెరగడంతో రహదారి ఇరుకుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. ఈ రహదారులపై రాత్రివేళ ప్రయాణించాలంటేనే వెనకంజ వేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రమాదకర మలుపులను సరిచేసి రేడియం స్టిక్కర్లు గాని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## రోడ్డుపై గుంతలను పూడ్చేందుకు మట్టికి అనుమతులు ఇవ్వండి

-తాసిల్దార్ రాజేందర్ రెడ్డికి గ్రామస్తుల వినతి

**కేశంపేట, అక్టోబరు 15 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని సంతపూర్ గ్రామం నుండి చౌలపల్లి గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు గుంతల మాయంగా మారి ప్రయాణించడానికి ఇబ్బందిగా ఉన్నందున సొంత నిధులతో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టడానికి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత సాజిత్ మట్టి తెచ్చుకోవడానికి అనుమతి ఇవ్వాలని తాసిల్దార్ రాజేందర్ రెడ్డికి బుధవారం వినతి పత్రం అందజేశారు. రోడ్డు అద్వానంగా తయారు కావడంతో 80,000 ఖర్చు చేసి రహదారిపై మట్టి పోసి రైతుల రాకపోకలు సులభతరం అయ్యేలా చర్యలు తీసుకునేందుకు నడుం బిగించారు. ఈ విషయ పై తాసిల్దార్ కు మట్టి పోయటానికి కొత్తచెరువు నుండి మట్టి తీసుకునేందుకు అనుమతి మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. గ్రామ అభివృద్ధి కోసం యువత ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు చేయడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో



రోడ్డుపై మట్టి పోసేందుక అనుమతి ఇవ్వాలని కోరుతున్న గ్రామస్తులు

మాజీ సర్పంచ్ వరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అశోక్, మధరం బలరాజ్, లక్ష్మీనారాయణ, లింగం, నవీన్, అశోక్, అర్జున్, అంజయ్య, పర్వతాలు, దర్శన్, జావీద్, చెన్నకేశవులు, సురేష్, శ్రీనివాస్, మల్లేష్, అనిల్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



నారపల్లిలో ప్రాథమిక మత్స్యకార సంఘం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జిల్లా సొసైటీ చైర్మన్ మన్నెరాజు

## మత్స్యకారులకు అండగా జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ పనిచేస్తుంది

జిల్లా ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మన్నెరాజు

నారపల్లిలో మత్స్యకార సహకారం సంఘ కార్యాలయం ప్రారంభం

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 15, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ నారపల్లిలో ప్రాథమిక మత్స్యకార సహకార సంఘ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభోత్సవం చేశారు. జిల్లా ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మన్నెరాజు చేతుల మీదుగా సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మత్స్యకారులకు అండగా జిల్లా ఫిషరీస్ కార్పోరేషన్ పనిచేస్తుందని అన్నారు. నారపల్లిలోని చెరువులపై పూర్తి హక్కులు ఈ సొసైటీకే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరకపట్ల రాము, గుండు రామ్మూర్తి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో రక్తహీనత దూరం



సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ ధనలక్ష్మి, ఎంపీడీఓ రాములు



గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ ధనలక్ష్మి

**కోట్‌పల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త;** గర్భిణీలు, బాలింతలతో పాటుగా ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోషకాహారంతో అందించడం వల్ల వారిలో రక్తహీనత దూరం చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దవచ్చని ఐసీడీఎస్ సుపర్‌వైజర్ ధనలక్ష్మి, అన్నారు. బుధవారం నాడు బంట్వారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల అవరణలో, అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మసోత్సవాల భాగంగా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. పిల్లలు, కౌమార బాలికలు, గర్భిణీలు పాలచ్చే తల్లులను లక్ష్యంగా చేసుకోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు పోషకాహారం తీసుకుంటే అనీమియా బారిన పడకుండా ఉంటారన్నారు. గర్భిణీలు, పాలు ఇచ్చే తల్లులు, మహిళలు పూర్తిస్థాయిలో పోషకాలు అంటే ఆహారం తీసుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టి రేపటి రాబోయే రోజుల్లో భావి భారత పౌరులు అవుతారన్నారు. గర్భిణీలు నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు రక్తహీనత శక్తి మాంసకృతులలోపం, అయోడిన్, విటమిన్, ఏ, బీ లోపాలకు గురికారన్నారు. పౌష్టికాహారం లోపం వల్ల బరువు తక్కువగా ఉండటం బలహీనంగా ఉండటం వంటి సమస్యలతో పాటు శ్వాస తీసుకోవడం గుండె కదలికలు, బుద్ధి మాంధ్యం, మృత జననాలు పిల్లలు మరణాలు, పురిటి మరణాలు సంభవిస్తాయన్నారు. ఆరోగ్యానికి ఉపయోగపడే ఆకు కూరలు, కూరగాయాలు, పండ్లు, ధాన్యాలు, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, మండల విద్యాధికారి వెంకటేశ్వర్ రావు, మండల వైధ్యాధికారి మజీద్‌ఖాన్, సీఎచ్ఓ విజయ్‌కుమార్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్, అజీరాబేగం, సంధ్యారాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంచంద్రయ్య, పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప, అంగన్‌వాడీ టీచార్లు గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

### గర్భిణీలకు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం



పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న అంగన్‌వాడి కార్యకర్త ఊర్మిళ

**జిల్లేడు చౌదరిగూడెం, అక్టోబరు ,15 (ప్రభాతవార్త):** గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికలు తప్పని సరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పద్మారం అంగన్‌వాడి కార్యకర్త ఊర్మిళ అన్నారు. బుధవారం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణీలకు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అందించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సోదరుని కలిసిన గుజ్జుల మహేష్



కృష్ణారెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తలకొండపల్లి అక్టోబర్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డిని రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ ఆలీ, తలకొండపల్లి మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల మహేష్‌లు కలిశారు. శాలువా పుష్పగుచ్ఛంతో సన్మా నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపినప్పటికీ, తలకొండపల్లి మండల జెడ్పిటిసి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి గుజ్జుల మహేష్ పోటీ చేసేందుకు సన్నద్ధం అవుతుండటం గమనార్హం.





రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న చేవెళ్ల స్వామి

## రిజర్వేషన్లు వచ్చేంతవరకు పోరాటమాగదు

బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు

**షాబాద్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** న్యాయపరంగా బిసి లకు రావలసిన రిజర్వేషన్లు వచ్చేంతవరకు పోరాటమాగదని 42 బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు అన్నారు. బిసి రిజర్వేషన్ సాధన సమితి షాబాద్‌లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారంతో నాల్గవ రోజుకు చేరుకున్నాయి. రిలే నిరాహార దీక్షను కుమ్మరి, శాలివాహన సంఘం మండల అధ్యక్షులు రాజేందర్, దర్శన్, నాయకులు శ్రీనివాస్, రమేష్, నవీన్, శివరాములు చేపట్టారు. వీరికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేవెళ్ల స్వామి పండ్లు తినిపించి దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిసిలకు రావాల్సిన న్యాయమైన రిజర్వేషన్ శాతాన్ని కొందరు కుట్రతో అడ్డుకుంటున్నారని ఆరోపించారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు రాజకీయాల్లో స్థానం కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పరిపాలనలో తమ వారు ఉంటేనే బిసిలకు న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అందుకోసం న్యాయపరంగా తమకు రావలసిన రిజర్వేషన్ శాతాన్ని పోరాడి సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు రాపోలు నర్సింలు, జడల రాజేందర్, కమ్మరి రవీందర్, చెందిప్ప జంగయ్య, ఒగ్గు రాజు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**కడ్తాల్, అక్టోబర్ 15, ప్రభాత వార్త :** మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పాఠశాల వ్యవస్థాపకులు శేషగిరి రావు కొనియాడారు. కడ్తాల్ పట్టణ సమీపంలో ఉన్న బటర్ఫ్లై సిటీలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశం గర్వించే భారతరత్న వంటి అత్యున్నత పురస్కారాలను ఏపీజే అబ్దుల్ కలాం అందుకున్నారు. దేశానికి రాష్ట్రపతి వంటి ఉన్నత స్థాయి పదవిని అలంకరించి ఆ పదవికే వన్నె తెచ్చారన్నారు. చివరికి ఆయన విద్యార్థులకు బోధనలు చేస్తూనే మరణించారంటే ఆయన జీవితం ఎంతో ఉన్నతమైందో అర్థం చేసుకోవచ్చు. ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివి. అబ్దుల్ కలాం వంటి మహనీయులు ఇచ్చిన స్ఫూర్తిని విద్యార్థులు యువకులు అందుకొని ముందుకు సాగాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహ వ్యవస్థాపకులు రమేష్ , పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజీవ్ నాంపల్లి, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రంగారావు, కోఆర్డినేటర్ శిరీష, ప్రియాంక, జోసెఫ్ రవికుమార్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, భుజంగరావు, విటల్, బద్రీనాథ్, రాము నిర్భయ్, నిర్భయ్, వెన్నం సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో నివాళులు



చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అబ్దుల్ కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కరాటే విద్యార్థులు

**షాద్‌నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** భారత మాజీ రాష్ట్రపతి, గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలను రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నంది అవార్డు గ్రహీత, మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ) పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అబ్దుల్ కలాం మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం ఆశయాలను, అడుగుజాడలను ప్రతి విద్యార్థి అనుసరించాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచి ఎన్నో కష్టాలను ఓర్చి, ఒక శాస్త్రవేత్తగా, భారతదేశ ప్రథమ పౌరునిగా ఎన్నో బాధ్యతలు నిర్వహించి, దేశానికి గొప్ప వన్నె తెచ్చిన మహనీయుడు కలాం అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ మన దేశం పట్ల గౌరవం కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అబ్దుల్‌కలామ్ సేవలు చిరస్మరణీయం: వైఎస్ఆర్



అవుషాపూర్‌లో అబ్దుల్ కలామ్‌కు నివాళులు అర్పిస్తున్న సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** దేశానికి మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ అందించిన సేవలు మరువలేనివని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో బుధవారం భారత అణుశాస్త్రవేత్త, మిస్సైల్ మాన్ మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఎ వి జె . అబ్దుల్ కలావ్ ం జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా అబ్దుల్‌కలామ్ విగ్రహానికి పూలమాళలు వేసి ఘనంగా నిర్వహించారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ దేశరక్షణ రంగానికి అబ్దుల్‌కలామ్ అందించిన సేవలు మరువలేనివని, దేశరక్షణ కోసం ఆయన రూపొందించిన క్షిపణులు ఎంతగానో దోహద పడ్డాయని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఏనుగు లక్ష్మారెడ్డి, నాయకులు ఏనుగు మచ్చేంధర్‌రెడ్డి, మహేశ్, భానుయాదవ్, మదార్, హిమామ్, సలీమ్, ప్రవీణ్, రఘురాంరెడ్డి, సాయిలు పాల్గొన్నారు.





## సిడితండాలో ట్రాక్టర్ బ్యాటరీ మాయం

**నందిగామ, అక్టోబరు 15 ప్రభాతవార్త;** నందిగామ మండలం సిడి తండాలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ మాయమైంది. సోమవారం పనులు అనంతరం సాయంత్రం గ్రామపంచాయతీ ఆవరణలో ట్రాక్టర్ నిలిపి గేటుకు తాళం వేశారు. సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న ట్రాక్టర్ బ్యాటరీని దొంగలించారు. మంగళవారం ఉదయం చూడగా ట్రాక్టర్ బ్యాటరీ తాళాలు పగలగొట్టి ఉన్నట్లు కనిపించాయి. ఈ సంఘటనపై గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో మూడు మార్లు జిపిలో దొంగతనం జరిగిన విషయం విధితమే. రంగపూర్లో జీపీ ముందు నిలిపి ఉన్న ట్రాక్టర్‌ను మాయం చేసిన సంఘటనలు లేకపోలేదు. మూడు రోజుల క్రితం అంతిరెడ్డిగూడలో మేక్కొండ రామస్వామి గౌడ్ ఇంటి ముందు నిలిపి ఉంచిన తన ట్రాక్టర్ నుండి బ్యాటరీ ఎత్తుకెళ్లినట్లు చెప్పారు. ఏది ఏమైనా వరుస దొంగతనాలతో జనం భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ శాఖ అధికారులు స్పందించి చిల్లర దొంగల ఆటలను కట్టించాలని గ్రామీణులు కోరుతున్నారు.

## మర్పల్లిలోని పాఠశాలలలో కాంట్రాక్టు నియామాకాలు

### ఎంఇఓ కె. అంజిలయ్య

**మర్పల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త:** మర్పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో తాత్కాలిక పద్ధతిన నియమాకాలు చేయడం జరుగుతుందనీ మర్పల్లి మండల విద్యాధికారి కె.అంజిలయ్య ఓప్రకటనలో తెలిపిరు.స్కావెంజర్ పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలనీ ,అలాగేమోడల్ స్కూల్ నందు హెడ్ కుక్కు, మరియువాచ్ మెన్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలనీ మండలానికి చెందిన 25 నుండి 55 వయస్సు మధ్యలోఉన్న మహిళలు దరఖాస్తూ చేసుకోవచ్చుననీ మండల విద్యాధికారి తెలిపారు.

## అలియాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన తుంకి రమేశ్

**శామీర్‌పేట, అక్టోబరు 15, ప్రభాతవార్త** అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌ను ఆ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు తుంకి రమేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంను ఆయన పలువురు నాయకులతో కలిసి సందర్శించి మున్సిపల్ కమిషనర్‌ను కలిసి అభివృద్ధి, సంక్షేమ పథకాల విషయంపై, మున్సిపల్‌లో ఉన్న సమస్యలపై చర్చించారు. అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా నియమితులైన తుంకి రమేశ్‌ను కమిషనర్ చంద్రశేఖర్ సన్మానించి అభినందనలు తెలియజేశారు. అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలుకు తన పూర్తి సహకారం ఉంటుందని నూతన అధ్యక్షులు తుంకి రమేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి,మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కె.కృష్ణారెడ్డి, బి.రాంరెడ్డి, టి.రాము, టి.యాదగిరి, కె.వెంకటేశ, మున్సిపల్ సిబ్బంది పలువురు నాయకులు పాల్గొన్నారు.



అలియాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను ఆ మున్సిపల్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులు తుంకి రమేశ్ కలిసిన,పాల్గొన్న నాయకుల దృశ్యం




ఎస్పైకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

## కొడంగల్ బంద్‌కు సహకరించాలి

### కేడిపి జేఏసీ కోన్వీనర్,కో కన్వీనర్

**కొడంగల్,అక్టోబరు 15ప్రభాతవార్త:** మెడికల్ కళావాల సమీకృత గురుకులాల తరలింపునకు నిరసనగా కేడిపి,జేఏసీ అద్వర్యంలో గురువారం నిర్వహించే కొడంగల్ బంధ్‌కు సహకరించాలని కేడిపి,జేఏసీ కన్వీనర్ లక్ష్మీనారాయణగుప్త,కోకన్వీనర్‌లు గంటి సురేష్‌కుమార్,ఎర్రన్‌పల్లి శ్రీనివాస్,రమేష్‌బాబులు కోరారు.ఈ మేరకు వారు బుధవారం ఎస్సై జీవీ,సత్యనారాయణకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం నిర్వహించే బంధ్‌కుమా ప్రజలందరూ స్వచ్ఛంధంగా సహకరించాలని కోరారు.కొడంగల్‌లోని మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పుడు తరలించడం సరైంది కాదన్నారు.కొడంగల్‌ను ఎడ్యూకేషన్ హబ్‌గా చేస్తామని చెప్పడంతో కొడంగల్ ప్రజలు అభివృద్ధిపై అనేక ఆశలతో ఎదురుచూస్తున్నారన్నారు.విద్యాలయాలను తరలిస్తున్నట్లు వస్తున్న వార్తలతో కొడంగల్ ప్రజలు నిరాశలో ఉన్నారనాన్నరు.కొడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడంతో ఈ ప్రాంతం అనేక రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అనేక ఆశలతో ఎదురుచూస్తున్నారన్నారు.విద్యాలయాలు తరలిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.కొడంగల్ అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందన్నారు.ఇప్పిటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాలయాల తరలింపును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఎం.గౌసన్,శాంత్‌కుమార్,రమేష్బఆబు,రవినాయక్,పవన్‌లాహోటీ తదితరులు పాల్గొన్నారు.

## బిసి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం చట్టం చేసి రక్షణ కల్పించాలి

### టిజేఎస్ తాండూరు ఇంచార్జ్ ఎస్.సోమశేఖర్

**పెద్దేముల్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బీసి బిల్ రక్షణకు కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో చట్టం చేసి 9వ షెడ్యుల్‌లోచేర్చి రక్షణ కల్పించాలని టిజెఎస్ తాండూరు ఇంచార్జ్ ఎస్.సోమశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బీసీలకు 42 శాతము రిజర్వేషన్లు అనే అంశంపై ప్రభుత్వం రక్షణ కల్పించలేకపోతోందని అన్నారు. అందకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని పార్టీలు అసెంబ్లీ తీర్మానానికి మద్దతు పలికాయని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర నాయకత్వంపై బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇచ్చినందని, పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టకుండా నిరాకరించడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ 42 శాతము బిసి రిజర్వేషన్లకు ఆమోదం తెలిపి, అమలు ప్రయత్నిస్తున్నప్పటికినేడు చట్టసభల్లో రక్షణ కల్పించే బాధ్యత మాత్రం ఇప్పుడుఅధికారంలో ఉన్న బిజెపిదే అంటే బిజెపి కోర్టులోనే ఉందని అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు రెండు నాలుకల ధోరణి నమ్ముకుండా తెలంగాణలో సామాజిక న్యాయం కోరే శక్తులన్నీ ఇప్పుడు మళ్లీ ఒకే వేదికపై వచ్చి రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో చట్టం కోసం కేంద్రంపై ఒత్తిడి తీవ్రతరం చేయవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. మరోవైపు ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న 42 శాతము రిజర్వేషన్ల చర్చను స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లకు మాత్రమేపరిమితం చేయకుండా విద్య ఉద్యోగ అవకాశాలను విస్తరిస్తు చట్టసభల్లో కూడా రిజర్వేషన్లు సాధించే పోరాటంగా మలచవలసిన అవసరం ఉందని అన్నారు. బీసీ జేఏసీ అధ్వర్యంలో ఈ నెల 18వ తేదిన జరుగనున్న తెలంగాణ రాష్ట్ర బంద్‌కు టిజేఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, ఇందుకు ప్రజలు సహరించాలని కోరారు.



అఖిలపక్ష బిసి సంఘాల సన్నాహక సమావేశంలో నేతలు

## బిసి రిజర్వేషన్ల ఉద్యమానికి సై..

### -- 42శాతం రిజర్వేషన్ల అంశాన్ని తేల్చాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**తాండూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అంశాన్ని తేల్చిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని తాండూరు అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం బీసీ జేఏసీ నాయకులు కందుకూరి రాజకుమార్, ఈడిగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో అఖిలపక్ష పార్టీల నేతలు, కుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుపై హైకోర్టులో స్టే విధించడాన్ని నిరసిస్తూ ఈనెల 18న జరిగే తాండూరు బంద్ అనే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని, బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని ప్రధాని నరేంద్రమోదీని సిఎం రేవంత్‌రెడ్డి అఖిలపక్ష పార్టీలతో కలిసి వెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని తీర్మానించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ అంశాన్ని తేల్చిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నేతలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కేజిబివిలో వాచ్‌మెన్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

### ..మండల విద్యాధికారి నర్సింగ్‌రావు

**పెద్దేముల్,అక్టోబరు 15, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం మారేపల్లి (గేట్) సమీపంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న రెండు కుక్ కమ్ హెల్పర్,ఒక వాచ్‌మెన్ పోస్టుల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి నర్సింగ్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్‌రావు మాట్లాడుతూ వాచ్‌మెన్, కుక్ కమ్ హెల్పర్ పోస్టులకు మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, వారు మండలానికి చెందిన వారై ఉండాలని అన్నారు.18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసు కలిగియుండాలని, అసిస్టెంట్ కుక్ కమ్ హెల్పర్ పోస్టులకు కనీస అర్హత 7వ తరగతి, నైట్ వాచ్‌మెన్ పోస్టుకుకనీస అర్హత 10వ తరగతి ఉండాలని అన్నారు. పై అర్హత కలిగిన అభ్యర్థులు మండల విద్యా వనరుల కేంద్రంలో ఈ నెల 27 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వార్త కథనానికి స్పందన

## అమ్మయ్య కీలక అధికారి వచ్చారు...

### -మాడ్గుల ఎంపిడిఓగా విజయలక్ష్మి

**మాడ్గుల,అక్టోబరు15,ప్రభాతవార్త:** అమ్మయ్య మాడ్గుల ఎంపిడిఓ విజయలక్ష్మి బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఈనెల 7న వార్త దినపత్రికలో 'కీలక పోస్టులు ఖాళీ' అనే శీర్షికతో కథనం ప్రచురించిన విషయం తెలిసిందే.స్పందించిన జిల్లా ఉన్నత అధికారులు మాడ్గుల మండల అభివృద్ధి అధికారినిగా విజయ లక్ష్మిని నియమించారు.దీంతో స్థానిక ఎన్నికలకు కీలకం అయినా అధికారుల లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామన్న ప్రజాప్రతినిధుల మొరను ఉన్నత అధికారులు ఆలకించారు. సూమరుగా సంవత్సరకాలంగా ఖాళీగా ఉన్న పోస్ట్ భర్తీ అయింది. ఇక్కడ పని చేసిన అధికారిని జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ఎస్సీ కార్పొరేషన్ ఇడిగా విధులు నిర్వహిస్తున్నారు.



నూతన ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మి

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి



తుమ్మలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

**జిల్లేడు చౌదరిగూడెం,అక్టోబరు ,15 (ప్రభాతవార్త):** అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుంచి మంజూరు అయిన ఇళ్లను వెంటనే పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అలాగె పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాలను ఆయన సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన ఉపాధి హామీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధి కూలీలకు సంబంధించిన ఈకెవైసి ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈసి లక్ష్మారెడ్డి, పంచాయితి కార్యదర్శి సౌజన్య, టెక్నికల్ అసిస్టేంట్లు దేవోజి, వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**దుద్యాల్, అక్టోబరు ,15 (ప్రభాతవార్త):** గిరిజన తండాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవుటి శేఖర్ పేర్కొన్నారు. బుదవారం మండల పరిధిలోని సత్తర్ కుంట తండాలో రూ.30 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయితీ కార్యాలయ నిర్మాణానికి కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో గిరిజన తండాల అభివృద్ధిని పట్టించుకోకపోవడంతో పూర్తిగా వెనకబడి పోయాయన్నారు. తండాల ు తప్పకుండా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి అభివృద్ధి ప ులకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. అలాగే ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి సమస్య పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామాల్లో తాగునీటి బోర్లు వంటి వివిద రకాల అభివృద్ధి ప ులు చేపడుతున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ సురెందర్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు కావలి నర్సిములు, రవి రాథోడ్, దేవిదాస్, పాండు నాయక్, హరిచంద్, శివరాం నాయక్, రాజు, నరేశ్ రాథోడ్, గన్య నాయక్. దేశ్య నాయక్, నర్సింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ, శివ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

## సంతాపూర్ గ్రామ శివారు డిసిఎం బోల్తా

### - సహాయక చర్యలు చేపట్టిన స్థానిక మాజీ సర్పంచ్ అంజయ్య

**కేశంపేట , అక్టోబరు ,15 (ప్రభాతవార్త):** కేశంపేట మండలం లోని సంతాపూర్ గ్రామ శివారు లో బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చేగుంట నుండి సంతపూర్ గ్రామానికి వెళుతున్న కోళ్ల దాన లోడు కలిగిన డీసీఎం వాహనం సంతాపూర్ గ్రామ శివారు లో అదుపు తప్పి బోల్తా పడింది. తృటిలో తప్పిన ప్రాణాపాయం డీసీఎం డ్రైవర్ క్లీనరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ బి అంజయ్య సంఘటన స్థలానికి చేరుకొని తనవంతు సహాయంగా సహాయక చర్యలు చేపట్టారు. ఎవరికి ఎలాంటి ప్రాణహాని లేకపోవడంతో పెద్ద గండం తప్పిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సి రెడ్డి,కేశవులు దుర్గం నారాయణ,బాల్ రెడ్డి,యాలాల శేఖర్,మాజీ ఎంపీటీసీ యాదయ్య,కోరెమోని యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.



సహాయక చర్యలో పాల్గొన్న మాజీ సర్పంచ్ అంజయ్య,తదితరులు

## దుద్యాల్‌లో లఘు చిత్రం షూటింగ్ సందడి..



లఘు చిత్రం షూటింగ్‌ను తిలకిస్తున్న గ్రామస్తులు

**దుద్యాల్,అక్టోబరు 15, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం లఘు చిత్రం షూటింగ్ సాగింది. డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాల వల్ల కలిగే అనార్థాల ు ప్రజలకు తెలియజేసేందుకు లగచర్ల గ్రామానికి చెందిన ఈర్లపల్లి రమేశ్ అనే వ్యక్తి లఘు చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మత్తు పదార్థాల ు తీసుకునే యువకులకు పోలీసులు ఇచ్చే కౌన్సిలింగ్ కు సంబందించిన దృశ్యాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో చిత్రీకరించారు. స్థానిక ఎస్సై యాదగిరి, సిబ్బంది ఈ దృశ్యంలో నటించారు. ఈ సందర్భంగా చిత్రాన్ని నిర్మిస్తున్న రమేశ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో చాలా మంది యువకులు మత్తుకు బానిసగా మారి జీవితాల ు నాశనం చేసుకుంటున్నారనే విషయాన్ని ఈ లఘు చిత్రంలో, పాత రూపంలో ప్రజల ముందుకు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నానని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే మంచి సందేహాన్ని ఈ పాతలో చూపించబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ షూటింగ్ లో దాదాపుగా 50 మంది ఆర్టిస్టులు పాల్గొన్నారు.

## చనిపోయిన కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్

**శంకర పల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త :** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు శంకర్ పల్లి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో చనిపోయిన శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని మున్సిపల్ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు విధులు బహిష్కరించి, ఆందోళన నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అన్ని దేవేందర్ మాట్లాడుతూ శంకర్పల్లి పురపాలక సంఘంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ మంగళవారం రోజున శ్రీనివాస్ అనే కార్మికుడు చనిపోయాడని అన్నారు అతని కుటుంబాన్ని ఆదుకోవాలని 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు అనేకమంది పారిశుద్ధ్య కార్మికులు తమ విధి నిర్వహణలో అనారోగ్యాల పాలై ప్రమాదాలకు గురై చనిపోతున్నారని అయినప్పటికీ మున్సిపల్ శాఖ అధికారులకు ప్రభుత్వ అధికారులకు చీమకుట్టినట్లైనా లేకపోవడం బాధాకరమని అన్నారు ప్రతి మున్సిపల్ కార్మికునికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రమాద బీమా కల్పించాలని యూనియన్ ఆధ్వర్యంలో అనేక పోరాటం నిర్వహిస్తున్నామని అన్నారు చనిపోయిన మున్సిపల్ కార్మికుడు శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోకపోతే నిరవధికంగా విధులు బహిష్కరించి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమం లో శంకర్ పల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బిసోల్లా రమేష్, కోశాధి కారి రాములు ఉపాధ్య క్షులు కృష్ణ, జవాన్ శ్రావణ్ పారిశుద్ధ్య కార్మికు లు వాటర్ మ్యాన్లు, ఎలక్ట్రిషన్లు , పాల్గొన్నారు.




ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

..శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయ 8వ వార్షికోత్సవం
..భారీ బోనాల ఊరేగింపు..పాల్గొన్న భక్తజనం
..డోలు, దరువు..శివసత్తుల పూనకాలు, భక్తుల కోలాహలం

## శామీర్‌పేటలో ఘనంగా బోనాల పండుగ



**శామీర్‌పేట, అక్టోబరు 15, ప్రభాతవార్త :** శామీర్‌పేటలో శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి బోనాల పండుగ ఘనంగా జరిగింది. డోలు దరువు, శివసత్తుల పూనకాలతో ఎంతో ఉత్సాహంగ అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకవెళ్లి సమర్పించారు. బుధవారం శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం 8వ వార్షికోత్సవంను పురస్కరించుకుని బోనాల పండుగను శామీర్‌పేట గ్రామ గౌడసంఘం సభ్యులు,భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం అమ్మవారి కల్యాణోత్సవం ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. ఇక బుధవారం శామీర్‌పేటలో శ్రీరేణుకా ఎల్లమ్మ బోనాల పండుగను పురస్కరించుకుని బోనాలతో మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీరేణుకాఎల్లమ్మకు, మాతమ్మలకు బోనాలను చేసి అమ్మవార్లకు సమర్పించారు. అదే విధంగ అమ్మవారిని భక్తులు దర్శించుకుని ఒడిబియ్యంను పోసి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం భక్తులతో మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు భక్తులతో సందడి కొనసాగింది. భక్తి పాటలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. శామీర్‌పేట గ్రామం నుంచి రాత్రికి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వరకు కొనసాగింది. దీనిలో గౌడసంఘం సభ్యులు, యువకులు,భక్తులు పాల్గొన్నారు.



శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారు పూజలు అందుకున్న దృశ్యం



పశువులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

## జపాల గ్రామంలో పశువుల వ్యాధినివారణలో ముందడుగు

**మంచాల సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** ఆవులు, గేదెలలో గాలికుంటు లాంటి అతి ప్రమాదకరమైన వ్యాధి నివారణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీకాల కార్యక్రమంను మంచాల మండలం జాపాల గ్రామం నుండి రాష్ట్ర సంచాలకులు డాక్టర్ బి.గోపి ఐఏఎస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన పాడి రైతుల సమావేశంలో మాట్లాడుతూ పశువులలో వచ్చే వ్యాధులతో ఆర్థిక నష్టం కలిగించే పెద్ద వ్యాధి గాలికుంటు వ్యాధి అని అన్నారు. ఈ వ్యాధిని భారతదేశం నుండి పూర్తిగా నిర్మూలించడానికి దేశవ్యాప్తంగా గాలికుంటు టీకాలు సంవత్సరమునకు రెండుసార్లు వేస్తారని, రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామానికి పశు వైద్య సిబ్బంది వెళ్లి తేదీ 15 అక్టోబర్ 2025 నుండి 14 నవంబర్ 2025 వరకు టీకాలు వేస్తారని తెలిపారు.గాలికుంటు వ్యాధి చీలిన గిట్టాలు కలిగిన అన్ని పశువులలో సోకుతుందని (ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, పందులు, జింకలు) తీవ్ర జ్వరం రావడం నోటి నుండి చొంగ కార్చడం, నోట్లో, కాళీ గిట్టలలో పుండ్లు ఏర్పడడం, పొదుగు వాపు రావడం, మేత తినకపోవడం, పాల దిగుబడి తగ్గిపోవడం జరుగుతుందని చెప్పారు. కోలుకున్న పశువులలో దాని జీవితకాలంలో 15 పాల దిగుబడి తగ్గిపోవడం, పునరుత్పత్తి పని శక్తి తక్కువ కావడం జరుగుతుందని తెలిపారు. సరే సరి జీవితకాలంలో ఒక అంచనా ప్రకారం లక్ష రూపాయల ఆర్థిక నష్టం ఒక పశువు ద్వారా రైతుకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గడ్డి జాతులను ప్రదర్శించారు. పశుసంవర్ధక శాఖ సంచాలకులు ఎన్.ఎల్.ఎం ( జాతీయ పశువుల మిషన్) లో పథక లబ్ధిదారుడు రాంప్రసాద్ రెడ్డి, శ్రీహరి ల మేకల పెంపకం (500+24) యూనిట్ సందర్శన చేసి వివరాలు తెలుసుకున్నారు. 50 మందికి కాలుష్యం, ఖనిజ లవణాల పంపిణీ చేశారు,150 పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ మధుసూదన్, సహాయ సంచాలకులు, డాక్టర్ వసంతకుమారి, పశు వైద్య అధికారులు డాక్టర్ సుధా, డాక్టర్ వనజ కుమారి, డాక్టర్ నీరజారెడ్డి, డాక్టర్ ఆనంద రెడ్డి, పశు వైద్య సిబ్బంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో డాక్టర్ సుభాష్ ఆకస్మిక తనిఖీ

**కొత్తూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** కొత్తూరు మండలంలో 343 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువుల ఆరోగ్యం కాపాడేందుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం ప్రతి రైతు బాధ్యతగా భావించాలన్నారు పశుసంవర్ధక విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుభాష్. గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం కొత్తూరు మండలంలోని ఎస్.బి. పల్లి, ఇమ్మున నర్వ గ్రామాల్లో పశువైద్య సిబ్బంది ఆధ్వర్యంలో టీకాలు వేశారు. మొత్తం 343 పశువులకు టీకాలు వేసినట్లు డాక్టర్ సుభాష్ తెలిపారు. కొత్తూరు మున్సిపాలిటీలోని కొత్తూరు తండాలో కౌన్సిలర్ సోమ్లా నాయక్, డాక్టర్ స్ఫూర్తి పాల్గొని పశువులకు టీకాలు వేయించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుభాష్ ఆకస్మికంగా తనిఖీ చేసి, పశువైద్య సిబ్బందిని అభినందించారు. రైతులు తమ పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రవి,హేమంత్, రైతులు హర్య,పాల్గొన్నారు.

### ప్రభుత్వం పశువులకు ఉచితంగా వేస్తున్న టీకాలను

## ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి

**షాబాద్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** పశువులకు ముందస్తుగా గాలికుంటు నివారణ టీకాలు వేయించి, రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రేగడి దోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రేగడి దోస్వాడ, మద్దూరు, కుమ్మరిగూడ, మాచనపల్లి గ్రామాల్లో పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు వ్యాపించు గాలికుంటు నివారణ కోసం ముందస్తుగా టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం పశువులకు ఉచితంగా వేస్తున్న టీకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

**కొడంగల్ రూరల్, అక్టోబరు 15 (ప్రభాతవార్త):** పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించాని కొడంగల్ పశువైద్యాధికారి డాక్టర్ నోహ అన్నారు. బుధవారం స్థానిక పశువైద్యశాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పశువైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉంటూ ముందు జాగ్రత్త చర్యగా ఉచితంగా వేస్తున్న టీకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొడంగల్ మండలంలోని గుండ్లకుంట, బుల్కాపూర్, ఎరన్‌పల్లి, ఆశమ్మకుంట తండా, కొండారెడ్డిపల్లి, పాత కొడంగల్, ఐనన్‌పల్లి, చిట్లపల్లి, ఖాజఅహ్మద్‌పల్లి, పోచమ్మకుంట, మైసమ్మ కుంట తండాల్లో మొదటి రోజు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వెంకటయ్య, శేఖరయ్య, జహీర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎదులాబాద్‌లో పశువైద్య శిబిరం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** పాడిపశువులకు తప్పకుండా గాలికుంటూ నివారణ టీకాలు వేయించాలని మేడ్చల్ జిల్లా పశుసంవర్థకశాఖ అధికారి డాక్టర్ శంకర్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని పశువైద్య కేంద్రం ఆవరణలో బుధవారం పశువైద్యాకారి నరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో మెగా పశువైద్య ఆరోగ్య శిభిరం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధికారి శంకర్, ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు టీకాల పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. 100 పశువులకు వైద్య సిబ్బందది గాలికుంటూ నివారణ టీకాలు వేశారు. పశువులకు చుడిపరీక్షలు, గర్భకోశ నివారణ చికిత్సలు చేసి నట్టల నివారణ మందును తాపించారు. ప్రతిరైతు తన పాటి పశువులకు ముందు జాగ్రత్త చర్యగా గాలికుంటూ నివారణ టీకాలు వేయించాలని సూచించారు.

ఈకార్యక్రమంలో పశుసంవర్థకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనాథ్, మండల పశువైద్యాధికారిణి డాక్టర్ పద్మిని, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మేడ్చల్ జిల్లా గొర్రెల, మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకల కుమార్, జూనియర్ వెటర్నిటీ అధికారులు భూషణం, కులకర్ణి, శంకర్‌రెడ్డి, సిబ్బంది గణేశ, శ్రీకాంత్, స్వప్న, రైతులు పాల్గొన్నారు.